క్లుప్తంగా

కృతజ్ఞత సభకు తరలిరండి

గద్వాల: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 21న ప్రభుత్వానికి కృతజ్ఞత సభను ఏర్పాటు చేశామని, ఈ సభకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిమ్మప్ప, రఘు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. టీపీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలను పూర్తి చేసిన పదోన్నతులు కల్పించి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతగా సభను ఏర్పాటు చేశామన్నారు.

ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

గద్వాల: జిల్లా కేంద్రంలో ప్రథమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 18–30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులకు 30 రోజుల పాటు ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నామని ఉపాధి కల్పన అధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎలక్ట్రీషియన్ (ఐటీఐ, ఇతర) చదివిన అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి ఎన్‌ఎస్‌డీసీ సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు 6303430789, 7671844901 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఏపీఓగా బాధ్యతల స్వీకరణ

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న సుజాత బదిలీపై మల్దకల్ మండలానికి వెళ్లింది. ఆమె స్థానంలో మల్దకల్ మండలానికి చెందిన సౌజన్య గురువారం బాధ్యతలు చేపట్టారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టండి



అయిజ: మున్సిపాలిటీలోని 16వ వార్డులో రోడ్లపై మురుగు నిలిచిపోయిందని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వార్డు ప్రజలు ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం రోడ్డు చిత్తడిగా ఉంటుందని, దానివల్ల దోమల ఉధృతి చెంది కాలనీవాసులు రోగాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి కాలనీ పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి



శాంతినగర్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని శాంతినగర్ సీఐ టాటా బాబు కోరారు. వడ్డేపల్లి పురపాలిక పరిధిలోని శాంతినగర్ పట్టణంలోని సరస్వతి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో సీఐ, ఎస్‌ఐ సంతోష్‌లు గురువారం మొక్కలు నాటారు. అనంతరం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ నిర్మూలన, సోషల్ మీడియాలో వచ్చే సమాచారంపై మంచి, చెడుల గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మమత, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన మరో కారు

ఉండవెల్లి: మండలంలోని భైరాపురం శివారులో ఆగిఉన్న కారును మరో కారు ఢీ కొట్టింది. దీంతో రెండు కార్లు దెబ్బతిన్నాయి. దీంతో అమినుద్దీన్ షరీఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌కు చెందిన అమినుద్దీన్ షరీఫ్ భార్య శ్రద్ధ, ఇద్దరు బంధువులతో కలిసి ఉండవెల్లి మండలంలోని పొలం రిజిస్ట్రేషన్‌కు వచ్చారు. భైరాపురం శివారులో ఉన్న తన పొలానికి కారులో వచ్చి పరిశీలిస్తుండగా, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు కారులో అలంపూర్‌కు వెళ్తూ ఆగిఉన్న కారును వెనుక నుంచి ఢీ కొట్టారు. దీంతో కారు డ్రైవర్ చెన్నయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. కారులో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. రెండు కారులు దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు.

ధరూరులో భారీ వర్షం

ధరూరు: మండలంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దాదాపు అరగంట పాటు కుండపోత వాన కురిసింది. ఖరీఫ్ పంట సాగుకు అనుకూలంగా మారిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నారు మడులు సిద్ధం చేసుకున్న రైతులు వరినాట్లు వేసుకునేందుకు కరిగెట చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

రైతు రుణమాఫీపై హర్షం



గద్వాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గద్వాల రూరల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం గద్వాల పట్టణం పాతబస్టాండ్ సర్కిల్‌లో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సరిత సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియా గాంధీ ఆశీస్సులతో ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.

కేటీదొడ్డి: మండల కేంద్రంలోని రైతు వేదికలలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి రైతు సంబురాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌గౌడు, శ్రీను, రాజు, జంగిలప్ప, సిద్దన్‌గౌడు, తిరుపతి ఉన్నారు.

మానవపాడు: ప్రభుత్వం రుణ మాఫీలో చేయడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మహ్మద్ సిరాజ్ అహ్మద్, భారత్‌భూషణ్‌రెడ్డి, బ్రహ్మేశ్వర్‌రెడ్డి, లింగారెడ్డి, పరమేష్‌నాయుడు, శేఖర్, మల్లేష్, పుందుకుర‌శ్రీను, వెంకటన్న, సుదన్న, రామకృష్ణ, మాలిక్, భాషా, ప్రభాకర్, యూత్‌నాయకులు సిరాజ్, పరమేష్‌నాయుడు పాల్గొన్నారు.

⇨ వీసీ ద్వారా ప్రత్యేక్షంగా మండలకేంద్రంలోని రైతువేదికలో రుణమాఫీ ప్రక్రియ సీఎం రేవంత్‌రెడ్డి రైతు ఖాతాలోకి జామ చేశారు. ఈ కార్యక్రమాన్ని రైతులు రైతువేదినలో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నేరుగా వీక్షించారు. రైతులు ఆనందోత్సావాలను నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు కె.జనార్దన్, పి.నాగేశ్వరావు, మణి ప్రకాశ్, వెంకటేష్, జగన్‌మోహన్ నాయుడు, భారత్‌భూషన్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

రాజోళి: ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడే కార్యక్రమాన్ని రైతు వేదికలో చూపించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో గోపాల్, రమణ, వెంకటేష్ గౌడు, నాగరాజు, రమేష్, రవి, నాగేష్,శేకర్‌రెడ్డి, వెంకటేష్‌రెడ్డి, పాండు, మక్తర్ బాషా, మక్బుల్ బాషా, శ్రీరాములు, బీసన్న పాల్గొన్నారు.

కేటీదొడ్డి: రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా సీఎం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలంలోని మైలగడ్డ రైతువేదికలో మండల వ్యవసాయాధికారి మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏఈఓలు ప్రీతిసుధ, ప్రియాంక, జ్యోతి, లావణ్య, రైతులు ఉన్నారు.

అలంపూర్ రూరల్: మండలంలోని బుక్కాపూర్ రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో వీసీ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. రెండు, మూడవ విడతలు ఆగస్టులోపు మొత్తం రైతుల రూణమాఫీ పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఓ అనిత, ఏఈఓలు సాయిరాం, అనిత, నీలిమా, నవీన్, మానస, రైతులు పాల్గొన్నారు

అయిజ: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంటరుణాలు మాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించడంతో మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో రైతులు సంబరాలు చేసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ రైతులకు వీసీ ద్వారా సీఎం ప్రసంగాన్ని వినిపించారు. రైతులు రైతు వేదిక భవనం ముందు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బాణాసంచ కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, షేక్షావలి ఆచారి, జయన్న, శ్రీధర్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీకి సంబందించి నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారం వీక్షించేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వీసీ ద్వారా రుణమాఫీ నిధుల విడుదలను వ్యవసాయ అధికారులు, రైతులు వీక్షించారు. వివిధ గ్రామాలకు చెందిన వ్యవసాయ విస్తర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

⇨ రైతుల రుణమాఫీపై మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలను నిర్వహించారు. రైతు వేదిక దగ్గర మాజీ సర్పంచు ధనలక్ష్మి, నాయకులు, రైతులు కలిసి సంబరాలు చేశారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీనాథ్, గౌస్, బల్గెర కృష్ణారెడ్డి, బజారి, చంద్రశేఖర్, రమేష్, బోయ దేవన్న, వీరేష్‌చారి, తిమ్మప్ప, ఆంజనేయులు, గోపాల్, గట్టు గోవిందు, పిల్లి నర్సింహులు, రైతులు పాల్గొన్నారు.

గద్వాల వ్యవసాయం: ప్రభుత్వం రుణమాఫీ చేసిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని వీసీ ద్వారా నిర్వహించారు. గద్వాల మండంలోని చెనుగోనిపల్లి రైతు వేదికలో స్థానిక రైతులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఏఓలు ప్రతాప్ కుమార్, భవాని, ఏఈఓలు, విద్యుత్‌శాఖ అధికారులు, బ్యాంకర్లు, రైతులు పాల్గొన్నారు.

ధరూరు: ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని, సీఎం రేవంత్‌రెడ్డి రైతు పక్షపాతిగా ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని మండల కాంగ్రెస్ నాయకులు డీఆర్ శ్రీధర్, వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో రైతులతో కలిసి సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాజారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీహర్ష, శ్రీనివాసులు, పరశురాముడు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుందని అలంపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి అన్నారు. ఎర్రవల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటన్న, నర్సింహులు, మద్దిలేటి, బజారి, ఉమాపతి, లింగరాజు, అంజి, కార్యకర్తలు ఉన్నారు.

⇨ ఎర్రవల్లి మండలంలోని పుటాన్‌దొడ్డి రైతు వేదికలో రుణమాఫీ సందర్భంగా సీఎం వీసీ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు భేటీ అయ్యారు. అనంతరం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీఏసీఎస్ అధ్యక్షుడు రంగారెడ్డి, ఏఓ అయూబ్, వెంకటేష్‌యాదవ్, రుక్మాందర్‌రెడ్డి పాల్గొన్నారు.



అయిజలో రైతువేదిక భవనం ఎదుట సంబరాలు చేస్తున్న రైతులు



మైలగడ్డ రైతువేదికలో రుణమాఫీ నిధుల విడుదల వీసీలో పాల్గొన్న అధికారులు, రైతులు



పుటాన్‌దొడ్డిలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు



మానవపాడులో రుణమాఫీని నేరుగా వీక్షిస్తున్న అధికారులు, రైతులు

రుణమాఫీపై వీసీలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఉండవెల్లి రైతువేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీపై సీఎం ఏర్పాటు చేసిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే విజయుడు పాల్గొన్నారు. రైతులకు ఎమ్మెల్యే సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి, ఏఓ సురేఖ, బ్యాంక్ మేనేజర్ ధనుంజయ్, ఏడీఏ టెక్నికల్ అధికారి వెంకటలక్ష్మి, నాయకులు సుంకన్న, రాజశేఖర్, లోకారెడ్డి, శ్రీనివాసులు, శ్రీరామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అక్బరుద్దీన్, ఎక్బాల్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

● మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత



మల్దకల్‌లో వీసీలో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, వ్యవసాయ అధికారులు, రైతులు

మల్దకల్: నిరుపేదల, రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. గురువారం మల్దకల్ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రైతు రుణమాఫీపై రైతులతో భేటీ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు నేరుగా రైతులు, అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ మండలంలో లక్షలోపు ఉన్న 2816 రైతులకు రుణమాఫి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం నిరంతర పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్‌బాబు, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, రామకృష్ణ, మద్దిలేటి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడు, గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



గట్టులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు



గొర్లఖాన్‌దొడ్డిలో నిధుల విడుదలను వీక్షిస్తున్న ఏఈఓలు, రైతులు



రాజోళి రైతువేదికలో సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు



ధరూరులో సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ చౌరస్తాలో ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

అలంపూర్: ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. అలంపూర్ చౌరస్తాలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయుడుకి నియోజకవర్గంలోని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు తమ సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను, 15 రోజుల సమ్మె హామీలు, ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన ఆరోగ్యశాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్స్ తక్షణమే ఇవ్వాలని, ప్రతి ఏడాది 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశల సమస్యలు త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు చెన్నమ్మ, సుజాత, నాగేశ్వరమ్మ, లక్ష్మీదేవి, రామేశ్వరమ్మ, పద్మమ్మ, వరలక్ష్మి, నాగేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ, దేవమ్మ, అమ్ములమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆశా వర్కర్ల వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన ఆశావర్కర్లు

గద్వాలరూరల్: జిల్లాలోని ఆశా వర్కర్లు గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని రాతపూర్వకంగా ఒప్పందం చేసుకొని, మేనిపెస్టో పొందుపరిచిందని ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేలు ఆశా వర్కర్లకు వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత, నాగ ప్రమీల, కురువపల్లి పద్మ, తదితరులు ఉన్నారు.

చిన్నారులకు ఆటపాటలతో చదువు



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

గట్టు: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో చదువు చెబుతారని, తల్లిదండ్రులు వారి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని టీచర్లు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ‘అమ్మమాట–అంగన్‌వాడీ బాట’ కార్యక్రమంలో భాగంగా గురువారం గట్టులోని అంగన్‌వాడీ టీచర్లు బీసీ కాలనీ, దళితవాడలో పర్యటించారు. 3 నుంచి 6 ఏళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులను కలిసి, పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతో పాటుగా పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పని సరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, సుజాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విధులకు అడ్డుపడిన వ్యక్తులపై కేసు నమోదు

మానవపాడు: మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీఓ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ చంద్రకాంత్ కథనం ప్రకారం.. మానవపాడు ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి 16వ తేదీన మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జీరో బిల్లులకు సంబంధించి ఆన్‌లైన్ పనులు చేయిస్తుండగా, అమరవాయి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ‘ఎంపీడీఓ నువేనారా?’ అంటూ గ్రామ పంచాయతీ వర్కర్‌ని తీసివేయాలని నిలదీశారు. ‘మా నాయకుడు.. మా కార్యకర్తలు చెప్పిన విన్నారా’ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. పంచాయతీ వర్కర్‌ని నేను తీసివేసే పని కాదు. శుక్రవారం, శనివారం గ్రామంలో గ్రామసభ నిర్వహించి మెజార్టీ ప్రజలకు అభిప్రాయం ప్రకారం నిర్ణయం తీసుకుంటామని వారికి చెప్పారు. ‘గ్రామసభ లేదు.. ఏమీ లేదు గ్రామ పంచాయతీ వర్కర్‌ని తీసివేయాలి’ అంటూ విధులకు ఆటంకం కలిగిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

మానవపాడు: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 16న ఎంపీడీఓ కార్యాలయంలో విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై గురువారం ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి కలెక్టర్ బీఎం సంతోష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యాలయంలో జీరో బిల్లులు ఆన్‌లైన్ చేసుకుంటున్న తనపై వ్యక్తిగత దూషణకు దిగి విధులకు ఆటంకం కలిగించినట్లు పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, అడిషనల్ కలెక్టర్‌కు, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశామని తెలిపారు.

ఫేక్ లింకులు క్లిక్ చేయకండి

రాజోళి: రైతులకు రుణమాఫీ చేసిన క్రమంలో దాన్ని ఆధారంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయే అవకాశముందని ఎస్‌ఐ జగదీష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన క్రమంలో రుణమాఫీ కోసం నకిలీగాళ్లు ఫేక్ లింక్‌లను పంపి క్లిక్ చేస్తే రుణమాఫీ అవుతుందని చెప్పి మోసం చేసే అవకాశముందని హెచ్చరించారు. రైతులు వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి లింక్‌లు వస్తే ఇంట్లో చదువుకున్న వారికి చెప్పాలని, వాటిని క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. యువకులు, విద్యార్థులు తమ ఇళ్లల్లో తల్లిదండ్రులకు, పెద్దలకు ఈ విషయాన్ని తెలియచేసి, వారిని అప్రమత్తం చేయాలన్నారు. సైబర్ నేరగాళ్ల మాయలో పడి నష్టపోవద్దని తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం



మొక్క నాటుతున్న ఉపాధ్యాయులు

అయిజ: వృక్షాలను విచక్షణ రహితంగా నరికి వేయడంతో పర్యావరణం దెబ్బతిందని, విరివిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ప్రధానోపాధ్యాయుడు రాములు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మాట్లాడారు. వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలను పాఠశాల మైదానంలో నాటి, ఆహ్లాదకర వాతావరణం ఏర్పరుస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, శ్వేత, రూపారాణి, వెంకట స్వామి, లక్ష్మన్న, భాస్కర్, తిమ్మప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

భక్త మార్కండేయస్వామి స్వర్ణోత్సవాలు



మోటర్‌బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

గద్వాల: పద్మశాలి సేవా సంఘం, పద్మశాలి యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలోభక్త మార్కండేయ స్వామి స్వర్ణోత్సవ వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. జిల్లా కేంద్రంలో భక్త మార్కండేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా మూడు రోజుల పాటు స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం 6గంటల నుంచి పలు పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు పట్టణంలో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈదమ్మగుడి చౌరస్తాలో కొండలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం ధ్వజారోహణం వైభవంగా చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం నాయకులు పులిపాటి వెంకటేష్, కొంకతి సత్యనారాయణ, మహంకాళి కర్ణాకర్, నామాల శ్రీకాంత్, సాయిబాబా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి

ధరూరు: ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మండలం కేంద్రంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ముదిరాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ర్యాలంపాడు నర్సింహులు విడుదల చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకట్రామ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మన్న, సురేష్, సవారన్న, బీచుపల్లి, పరశురాముడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలలు సురక్షిత వాతావరణంలో పెరగాలి



ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న బాలల సంరక్షణ అధికారి నర్సింహులు

ధరూరు: బాలలందరు సురక్షిత వాతావరణంలో పెరగాలని బాలల సంరక్షణ అధికారి నర్సింహులు అన్నారు. గురువారం మండల కేద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిశు సంక్షేమశాఖ వారి బాలల సంరక్షణ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆడ పిల్లలపై సోదర భావంతో ఉండాలని, బాలల వేధింపు నిరోధక చట్టం 2012పై అవగాహన కల్పించారు. వేధింపులకు గురయ్యే బాలికలు 100కు లేదా 1098కు కాల్ చేసినా న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్ సురేష్, సూపర్‌వైజర్ సునీతమ్మ, ఉమెన్ హబ్ కో ఆర్డినేటర్ జోత్స్న, సఖి కేంద్రం కవిత, స్వాతి, కానిస్టేబుల్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.